UNIVERSAL
LIBRARY
OU_204044
UNIVERSAL
LIBRARY

ఓం

శ్రీహయగ్రీవాయనమః.

# హారంగదు

( ధార్మికోద్బోధనము )


రచయిత

N. Ch. టి. శ్రీరంగాచార్యుడు.



మొదటికూర్పు

**200**

శ్రీవైష్ణవవిద్యార్థిసంఘపక్షమున,

శ్రీనివాసముద్రాలయమందు ముద్రింపబడియె.

1944

వెల: 0-2-0

మహాశయులారా!

నేను వ్రాసినజీవితచరిత్రలలో ప్రథమమందు నామిత్రుని పవిత్రజీవితచరిత్ర రచించి ధన్యుండ నైనాను ఈగ్రంథరచనకు ప్రోత్సహించి, సర్వవిధములసాయముసల్పిన, సద్విద్వాంసుడగు, ఓలేటి నరసింహాచార్యులగారికి ఆ ఈశుడభివృద్ధి గాంచుటకై తోడుపడుగాక! ఇందుండు తప్పులనుగాని, దోషములనుగాని సోదరభావమున నాకు తెలిపినచో, ద్వితీయముద్రణయందు సవరించుకొందును.

ఇట్లు

గ్రంథకర్త.

---

గమనిక: ఈగ్రంథమునకు, మ. శ్రీ. గండే నారాయణగారు, రు. [౧౦] నొసంగినారు. అందుకు ఆ మానవునకు; వారి కుటుంబాభివృద్ధి చేసి, ఆయురారోగ్య సంపదలిచ్చుగాక!

# అభిప్రాయము.

స్నేహితులారా!

ఆహా! మనము మానదినములెల్లను వ్యర్థముగా గడుపుచున్నాము. మానవజన్మసర్వము నతిభీకరకరాళదంష్ట్రికములలో నవలీలగా మ్రింగివేయ నిరీక్షించుకొనియున్నది. ఉత్కృష్టమగు మానవజన్మమెత్తి, పడరాని కష్టములుపడుచును. అంత్యమున ఈ మానవశరీరమును మృత్యువునోటబడవిడుచుటకంటె అజ్ఞానమేమి కలదు? కాన సుఖదుఃఖముల మరచుటకు, నిత్యానందపవిత్రానేక కల్యాణగుణానందుండైన సర్వేశ్వరుని జేరుటకు పరమభక్తి గలవలయును. అంతకన్న వేరుఉపాయములేదు. తత్కారణమున దీనిసగత్యముగా విచారింప సులభమై, మనోహరంబై రాజమార్గముగానున్న పరమపవిత్రమైన భక్తిలో నడచుచు. సద్విహితధర్మముల తప్పక నాచరించవలయును. తన్మార్గము తెలియదాయెనని సందేహమావలదు. హరిభజన, దేవాలయములును పలు పవిత్రస్థానముల కరుగుట. భక్తులసహవాసము జేయుట. వ్యాసాంబరీషపరీక్షిదాది భక్తాగ్రగణ్యుల చరిత్రలు పఠించుట. దివ్యజ్ఞానులదర్శించి తత్త్వబోధలనువినుట మొదలగు నీయుపాయములచే భక్తితో ప్రతివ్యక్తి ఆదర్శప్రాయుండగును. సంసారకష్టములకు వెనుదీయరాదు. ఏలనన యిచ్చటనే లైనటువంటి దారిద్ర్యములు, పాపచింతలు ... శక్తినంతయు వృధాగడుపుచుంటిమి. ఎన్నో ... ష్టప్రయత్నముచే సంపాదించినదైనా స్వప్నములుగ నన్ను వస్తు

వులవలెనే మనకుగానరావు గాన, శాశ్వతసంతోషప్రదమైన మోక్షముబొందుటకు ప్రయత్నింపవలయును. అందువలన; ప్రతినిత్యము అరుణోదయకాలమున లేచి, ఈశ్వరుని మనసా వాచా కర్మణా ఐదునిముషముల కాలము ధ్యానించి, భగవద్భక్తిపరుడై యుండి భానోదయమైన తర్వాత భగవద్గీతాదిగ్రంథముల చదువుకొనవలయును. మరల్ల భాస్కరాస్తమయమైన తదుపరి వైదికులు సంధ్యావందనాది భగవత్పూజనలో కాలముగడుపవలయును. అసత్యము నెన్నటికి నాడకూడదు. ఆరోగ్యముంచుటకై రాజస తామసపదార్థములపై దృష్టినుంచుకొనవలయును

శరీరాభివృద్ధియోగాక ఆరోగ్యస్థితికావలయునన్న కొన్ని నియమముల పాటింపవలయును. గాన, ఈక్రింది నియమముల పాటించువారికి యుపాసకులందు సౌఖ్యానందములతో మాకు

(1) సత్యంవద- [2] సత్యమును మనోవాక్కాయముచే తెలుపువాడు ఉత్తముడనబడును. [3] సత్యముగ్రహిం, దానిఫలితము మధురము; దానిని మనసారగోరవలయును. (4) స్వప్నమందైనను, హాస్యముకొరకైన నసత్యమాడకుము. [5] సత్యమే ఈశ్వరస్వరూపము. [6] సత్యవ్రతులకే సర్వేశ్వరుడు కాన్పించును. (7) నారాయణుని భక్తితో పూజింపుము. [8] ఈకలియుగమందు ప్రవత్తిమార్గమొక్కటియే మానవులకు సులభసాధ్యమగు భక్తిసాధనము. (9) జ్ఞానవికారాధనచే

మోక్షములేదు. [10] ఈశ్వరుని శాసనగ్రంథములు వేదములు వాటినియమము లాచరింపుము. [11] తైలవిరహితజ్యోతి వెలుగనిరీతి, భక్తిలేనిమానవుడు తరింపజాలడు. [12] మనశ్శుద్ధి కలిగి ఈశ్వరుని ఆరాధింపుము. 13 భగవద్భక్తి, సత్పురుషుల సేవ మోక్షమునకు ముఖ్యసాధనములు. 14 భగవంతుడు; నిత్యానందస్వరూపుడు. భక్తిగలవానికి అతిసుందరరూపముతో నేకాన్పించును 15 పరేశ్వరునిమీద నమ్మకముంచుము. నాస్తిక్యమునాశనమునకు కారణము. 16 స్థావరజంగమాత్మకప్రపంచమందు భగవంతుడున్నాడనుభావమే భాగ్యమైనది. 17 భగవంతుడు అనంతకోటిగణపరాయణుడు; ఆదిమధ్యాంతరహితుడు. 18 పామువంటిది పాపము; ఆశ పిశాచము వంటిది. 19 కామసౌఖ్యములనెడు కురంగములను సంసారమను అరణ్యమధ్యమున విడువుము. 20 అగ్నికన్న మించినది దుఃఖము: అగ్నిశవమును మాత్రమేకాల్చును. కాని, దుఃఖము తనజీవితసర్వస్వమును నశింపజేయును. 21 మానవశరీరము చీము, రక్తము, మాంసము, ఎముకలతో కూడుకున్న దశాశ్వతమని యెరుంగుము 22 పరసతిగమనమునకై కామోద్రేకమొనరించి జీవించుటకన్న, కటికవాని కఱుకకరవాలముక్రింద తలవంచుట మేలు. 23 జిహ్వచేయుపాపములు నాలుగు. అసత్యమాడుట, ఒకనిపై నేరము లారోపించుట, దురాలాపము లాడుట, అనర్థవచనములుపలుకుట. 24 పరస్త్రీగమనము, చౌర్యము, అభక్ష్య

భక్షణములు శరీరాదులుచేయు పాపములు. 25 అసూయ, ద్వేషము, కామక్రోధాదిషడ్గుణములు మనస్సుచేయు పాపములు. 26 బాలురకు సంసారసుఖములయందు బోధపడనివిధముగా ప్రపంచికసుఖాదిరతులకు పరబ్రహ్మానందము రుచింపదు. 27 సంతోషపూరితవ్యక్తి తనజీవితమందెన్నడైన కష్టముగలుగబోదు. 28 సర్వేశ్వరుడు సర్వవ్యాపకుడు కావున, యెవరుచూడరని పాపభావనాకార్యములు చేయరాదు. 29 పరబ్రహ్మసుఖానుభవము తెలిసినమానవులు తుచ్ఛములైనయితరసుఖములను గోరరు. 30 భక్తులదుఃఖములన్నియు స్వీయదుఃఖములుగాభావించి, ఆదామోదరుడు వారిని రక్షించును. నాసోదరుడు యిట్టినియమములాచరించెను, ఆచరింపజేయుచు కీర్తిశేషుడయినాడు. ఈగ్రంథకర్త; నాకుచిరకాల బంధుస్నేహపూరితమనస్సున సహాయపడిన సద్వ్యక్తి, ఈపుస్తకగ్రహము నిర్మించి, అందుకు అంధకారమును దూరముచేయుటకై తన మృదుమధుర వ్యాసజ్యోతిని నిర్మించి. యందు నాయుమజానినా మము చిరకాలనివాసినిగా చేసియున్నాడు. అందుకు ఆదేవుడీతనికనికాలము స్మరించుచు నాయురారోగ్యస పదలిచ్చుగాక!

ఇట్లు
సోదరి స్వయంపాకమ్మలు.
అయ్యగారి శైమ్మలు.

# పారంగడు

ప్రపంచములో పుణ్యక్షేత్రమందుండిన మానవుడు లోకోపకారనిమిత్తము కార్యములు సల్పుచుండుట ఈదినములలో కల్ల; వర్ణాశ్రమాచార ధర్మాచరణ త్యాగము మొదలగు విషయరహితులైన మానవులు ప్రతికి అనేకవిధముల లోకోపకారమునకై పనులనేకములు చేసినను కాంక్షభవనము నిర్మించుకొని, చంద్రమునిఁ బోలి ప్రకాశించుచున్న ఆత్మశక్తులు బ్రతుకుటనేమి! మన భారతీయులు బ్రతుకక పోవుటనేమి? తత్కారణము వీరలు ధర్మభ్రష్టులవుటయే. పూర్వమందలి నాగరికతామూలంబైన స్వదేశమును విడచి, పరదేశీయులచే అవలంబనమైన బ్రహ్మచర్యము కొండలకు అశనప్రయత్న యాచరణాపరులైనవారికి, యిటీవల నిరాహారము భాపించుచున్న ముప్పది వత్సరములు జీవించి సత్ప్రవర్తనాచరణచేయు జీవులు తక్కువ. పాశ్చాత్య నాగరిక పిశాచస్త్రీ విదేశ వస్త్రములధరించిగానే మనవారలు మోహించి వారలకుండు ధర్మలు ఆచరణచేయు సద్వ్యక్తుల సహవాస మహాగ్నిచే గలిగిన అధర్మాచరణా కించిత్మాత్రమైన పాటించలవడి అల్పాయుష్యదవుచున్నారు.

అంతియేకాదు, అట్టి ఆచారవిరహితులుమాత్రము పూర్ణాయుష్యమంతు లవుచున్నారా? లేదు, దానికి కారణము,

అతని వాళాహాతిచే అతనికి కీడుగలుగక, పాపము! పుణ్యపురుషునికి తగిలి కీర్తిశేషు డగుచున్నాడు ఈశ్వరుడుకూడా ఇట్టివారిని ఉంచడు. ఏలనన అతనిచే కలుగు సంతానము పుణ్యసంతానము కానివ్వండి? కాని, ఇతను పాపసహిత సంసారనౌక నడిపించుతూ ఉండుట సహించక పుణ్యపురుషులను, పాపీచిరాయుః సుకృతీగతాయుః అన్నట్లు తమకు తామే గ్రహింతును. కాని, అతనికీర్తి ఎల్లప్పుడంతో ఉన్నత చంద్రికవలె ప్రకాశించుచుండును అతనిచే చేయబడిన ధర్మకార్యములు మార్గదర్శకములై తోవచూపించును. ఆవ్యక్తిచే నల్పబడిన సద్గ్రంథ పఠనచే ధర్మాచరణ గుణముల గలుగజేయును. ఆ దివ్యపురుషుని దేశసేవ అన్నివిధముల సోదరులకు చేయూత నొసంగుచుండును. అట్టి దివ్యపురుషుల చరిత్రలు బట్టి చి ధర్మాచరణ మానవజీవితములో నల్పు వ్యక్తిసత్పురుషత్వవిశేషాది గుణపూర్ణితుడై విద్యుచ్ఛక్తివలె ప్రకాశించుచుండును.

## వంశవివరణ.

శ్రీ మత్ప్రతాప రుద్రేంద్ర పాలితంబైన. ఓరుగల్లుకు కొలదిదూరమునున్న, "వేలుపుగొండ" ఈనాయకుని పితామహుని నివాసస్థానము; శ్రీమద్భాగవత గ్రంథకర్తయగు, పోతన దేశమిచ్చుటకు సమీపము. జాత్యైన దూదేకులతైన ధనాచే, చేయబడిన ధర్మకార్యములు, కట్టించిన ప్రాచీనభార

తీయుల శిల్పచాతుర్యమ్మై పుణ్యాతమ. నిరూపించు కోటలనుగలిగిన ఆ దేశము పుణ్యదేశము. ప్రహ్లాదుని రక్షించి, అతనికి ధర్మోపదేశముల నల్పి వెలసిన లక్ష్మీనృసింహస్వామి క్షేత్రమది; అందందు హరితవర్ణ కదంబ వృక్షములు, అచ్చటచ్చటనున్న నిర్మల శీతలోదక ప్రదేశంబులు, దర్శించ ప్రతివ్యక్తి హృదయమాకర్షింపబడుచుండును. అందందు వానరములు పురాతన కోటలలో తిరుగునపుడు పూర్వపు రామాయణ దర్శనమగును.

ఇట్టిప్రదేశమున సకల పవిత్ర చరిత్రుండగు ఆత్రేయ ఋషిగోత్రజుండు ఋక్శాఖ, మతము విశిష్టాద్వైతము; పేరు రామస్వామిగారు; ధర్మపత్ని నామము లక్ష్మీనరుసమాంబ, అతనికిగలిగిన సంతానము మోఘము; "అపుత్రస్యగతిర్నాస్తి" అను వాక్యమతనియెడ సార్థకముగాక, ప్రాచీనకాలమున దన కారణమూర్తి దుష్టశిక్షణ శిష్టరక్షణ సల్పి తన చరిత్రను సువర్ణాక్షరములచే లిఖింపబడి ప్రఖ్యాతిగాంచిన శ్రీరామ సంతానమే మన రామస్వామిగారి సంతానము. కుశలవులంబోలు నిద్దరు కుమారుల గనియెను. ప్రథమ కుమారుని పేరు. లక్ష్మీనృసింహాచార్యులు, తమ స్వామిపేరు పెట్టుకొనిరి. రెండవ కుమారుని పేరు జగత్ప్రఖ్యాతి గడించి స్వదేశీయుల చేతనేగాక పరదేశీయులచే నాదరింపబడి, భాష్యకర్తలలో నగ్రస్థానమొందిన లక్ష్మణాచార్యులని తమ ద్వితీయ సుతుని నామ మిడిరి. [రామానుజుల పేరే లక్ష్మణాచార్యులు] ఏవు కాదుహాంద్రగని

కళ్యాణమును గలిగెను. అందు ప్రథమ పుత్రుడు పరంగోడు వచ్చియుండ అతనికి నిద్దరు సఖులు ముగ్గురు స్త్రీలుగలిగిరి. ప్రథమ పుత్రుడు "నరసింహాచార్యులు" ఇతడు చిన్నకాలము నుండే, ఆయుర్వేద విశారదత్వము గలిగినవాడు ఇతడు తన తమ్మునియెడ అవ్యాజానురాగ యుక్తుండై చివరకాలమందే, సహప్రేమతో నుండెను. ఇతని త్యాగత్వ ధర్మగుణములు నిక్కిలి వర్ణనాతీతములు. ఇతని ద్వితీయ పుత్రుండైన శ్రీరంగడే సారంగము. ఈజీవిత చరిత్రమందు నగ్రస్థానమొందు నాతడు స్వభావమును సంబోధించి, యన్నివిధముల స్వీయధర్మములాచ రించుట. అహంభావము, స్వార్థ విసర్జనాపురుషుండై త్యాగత్వ గౌరవ ప్రాముఖ్యముగా చూపించిన ధైర్యశాలి. ఇతని పతని చరిత్ర పఠించి ధర్మగుణప్రవర్తకుల మవుదము.

## జననము, శిక్షాసంస్కారము.

అది యక్షయవత్సర ఆషాఢ శ్రావణ మాసములు, ఆకాశమును వివిధవర్ణ మేఘములతో నిండి వృష్టివర్షింప దొడంగిన దినములు. అప్పుడప్పుడు కానిపించు నిర్మలఆకాశము, సంపూర్ణముగా నిండిన సరస్సులు, సహృదయముతో సుస్వాగత మొసంగుచున్నట్లుకానిపించు దృశ్యములు, పచ్చనిపైరులుపొదరిండ్ల మాదిరిగా గానుపించుచుండ; పతిమానవుడు ముగ్ధుడవుచుండెను. ఒకసారి కాఱుమబ్బు లావరించ మత్స్యవెలుగు శంపా

లతా చిత్రములంగాంచ మనస్సునకు సంతోషమగుచుండెను. ఓరుగల్లు అన్ని విషయముల కనికిష్టు. అచటశాలీలచే నేయు వస్త్రములు, ప్రతాపరుద్రేంద్రనిర్మిత కోటలు గలిగిన ఆ ప్రదేశము పుణ్యదేశము నాడు ఆషాఢ శుద్ధ అష్టమీ ఆది వారముదయకాలము. పక్షులు నిదుర మేల్కాంచి ఆహార నిమిత్తము నింగిని సంచారముసల్పుచుండెను. భానుడు తనబాల భాస్కరకిరణములచే వృద్ధినొందె. తెనకాది గ్యాగ్నిహోత్రస్పర్శనీలోకము గానుపించుచుండ. “శ్రీలక్ష్మీనృసింహాచార్యుల” వారి ధర్మపత్ని “సింగమాంబ” [౧౦] ఘంటలకు మగశిశువుం గని కృతార్థురా లయ్యెను.

మృగాంకుడు పూర్ణిమవరకు సకలకళలతో ప్రకాశించినట్లు, బీజము మెల్లమెల్లగ వృద్ధిగాంచి పుష్పసహితలతగానున్న ట్లీబాలకుడు పెరుగుచుండెను. ప్రహ్లాదునికి “అ” యనిచెప్పిన ‘నమ్మాతా’ యన్నట్లీ శిశువాడు “అసారం సంసారం” అన్నట్లు తోచుచుండెను. ఇతను ధూర్తుడుగాక సాత్త్వికవృత్తి నవలంబించి పంచవర్షప్రాయమునుండి, ఆంధ్రపాఠక్రమమును మొదలిడెను. వృద్ధిగాంచుల తాచిహ్నములప్పుడేగాన్పించునట్లుల, నాబాలుడు పఠనాభివృద్ధినిగాంచ దేదీప్యమానంబగు తేజము గాన్పింప మొదలిడెను. పదియవ వత్సరమునకే ఆచిన్నవాడు నాటకపఠన సంపూర్ణముసల్పె. భారతభాగవతాది గ్రంథముల పఠన మొదలిడెను, అతడు వ్యాఖ్యానకములగు

అనేక సుగుణవిశేషములచే వలరారుచుండెను. అతని సువిశాల హృదయము ప్రధానముగా దయతో పూర్ణమయ్యెను. గోసంరక్షణ, పశువులయెడలచూపు నుదారభావ మతని చిన్ననాటి నుండియే ఏర్పడుచుండెను.

## వత్త్ర స్వీకారము.

ఆర్యావర్త మన్నివిధముల అనాదో దేశకహితస్థైనము హ్వారుచున్నది. ప్రాచీనకాలమందుండు ప్రజలజ్ఞులుగను. అహాగరీకులునుకారు. స్వీయభాషను వదలి. పరభాషాజ్ఞానసంపాదన చేసుకొని వారిథ టీంగోకూడా ప్రాచీన మాతృభాషను కాక, పరభాష మాతృభాషగా భావించనంతమాత్రమున వారజ్ఞులుకారు; నరికకా! స్వదేశీయ వస్తువ్రగహణ. పరదేశ వస్తుస్వీకరణ, లేనంతమాత్రమున వారు వస్త్రహీనులుగను. అనాగరికులుగను కారు. వారుగమథర్మాచరణయందు నిమగ్నులై ఉన్నతాత్మ భావనతో వారి నైతికసమాజము లన్నివిధముల బాగుగా నుండెను ఆత్మయు నుగత్వము పూర్వజన్మము, పరజన్మము స్వర్గము, నరకము, కర్మఫలము, పితృ దేవతారాధనకై పుత్రోత్పాదనము పిండతర్పణములు, పుత్రోద్భవముతో పున్నామనరకము లేక పుణ్యములభించునను విశ్వాసముతో మనభారతదేశము ప్రఖ్యాతిఁ జెందినది.

తత్కారణముననే మనదేశమందు. పాశ్చాత్యదేశములందువలె విడాకులుగాని, అధర్మకార్యములుగాని లేక నిప్పు

గ్యాదేశము అదర్శప్రాయత్వసిద్ధి నొందినది. ఏకశిలానగరమం దుండు "ఓలేటి లక్ష్మీనృసింహాచార్యుల" వారు మనకథానాయకుని తండ్రికడకు వచ్చి, పుత్రవిహీనమైనఁ గలుగు ఫలితము మానవులెల్లనుంచుకొని 'తేవృత్రం మమదీయతాం' అనియడుగ "పరోపకారార్థమిదంశరీరం" అనిభావించి తనను పెంచిపెద్ద చేసి అతనితో కొంతపనియగునని భావించిన, ఆవ్యక్తి యింకొకని కుటుంబాభివృద్ధియగునని తలచి అతను "లక్ష్మీనృసింహాచార్యులు" మరియు నతనిభార్య 'రంగమాంబ' గారు దత్తునొసంగి స్వార్థపరిత్యాగనిరూపణ సల్పెను.

## ఉపనయనము.

పురాతనులు ప్రపంచాదర్శప్రాయత్వసిద్ధినొంది, పెక్కు పురాణగ్రంథముల రచించి, మార్గదర్శకులై, తమధర్మశక్తిఁ బ్రఖ్యాపనచేసినమాహాత్మ్యము వారిబ్రహ్మచర్య బలమే. అట్టివ్రతదీక్ష చేసిర్యని గవాగ, క్రోధాదిదుర్గుణముల నడంచుకొని, సుప్రసిద్ధినొందినారు. అష్టవర్షప్రాయముగలిగిన వ్యక్తి దీక్షార్హుడు. పాతికవత్సరముల వరకు యీవ్రతదీక్ష యుండును. అట్టి ఆశ్రమస్వీకారమునకు ముందు ఉపనయనమొసల్పి గురుకులాశ్రమమునకంపుదురు. అరీతిగనే మారంగనికి ఉపనయనము, దత్తమాతాపితలు సల్పిరి. లోకములో స్వీయతలిదండ్రుల విడచినప్పుడు లేపోయినప్రదేశమున నున్నవారిని చిరాకుపరచి, వారలవిసిగించి స్వస్తి చెప్పుదురు; కాని యితనట్లుగాదు. దినముప్రతి ధనమందో

రీతి నెంతసంతోషముగునో, అల్లాగే మారంగని తలిదండ్రులు సంతోషముగాంచుటయేగాక, వెళ్లిన రెండుసంవత్సరములలో నూతనగృహనిర్మాణ మయ్యెను. అతనన్నివిధముల వారికిగృహాంతర్భాగమున నున్న గోడవలె సహాయముసల్పుచు ఆనందడోలికలందు నూగించుచుండెను.

## యాత్రాగమనము.

అది శరదృతువు. శీతకాలము; అట్టికాలమందు శ్రీరంగాది క్షేత్రములందు ఉత్సవదినములు; కావున, మన శ్రీరంగడు యాత్రానిమిత్తమై దత్తుతలిదండ్రులతో బయలు వెడలెను. ప్రథమమున హైందవులకు పుణ్యప్రదేశమై వైకుంఠదర్శనమునకు స్థానమై మన కన్నివిధముల శృంగారప్రబోధముసల్పు, శ్రీరంగక్షేత్ర శ్రీరంగనాథుని పాదపంకజములను మారంగడు సందర్శనముసల్పి సత్పురుషు డయ్యెను. పెన్నరంగణి శ్రీపెరుంబూదూరు శ్రీభాష్యకారుల దర్శించి, వైష్ణవమతప్రవిష్టత్వముచే భాగ్యుడాయెను, నగరములలోకెల్ల నగ్రస్థాన మని అలరారుచున్న కంచీవరదుని సేవించి యుత్తము డాయెను. మధుర అనంతశయనము సేతువును సందర్శించి సద్ధర్మాచరణీయు డాయెను. తిరుపతి. తిరునారాయణపురము తిరిగి వెంకటవరదనారాయణులంగాంచి. వారినామోచ్చారణమున యుత్తమోత్త్వసిద్ధినొంది సరసు డాయెను. మలబార్ మొదలగు పట్టణముల సంచారముచేసి, నాగరికతను తెలుసుకొని సంతోషహృదయుం

డైన మా రంగడు నాగరిక ఆదర్శప్రాయుడు. ఇన్ని పుణ్యక్షే
త్ర దర్శనావిశేషముచే నతను దైవజ్ఞుడని భావింప వచ్చును.
ఈరీతిగా నతడు ఒకవత్సరము గడపెను.

## వివాహము

ఇటీవల భావించిన మువ్వది వత్సరములు ఆయువుగాన. భారతీయుల కల్ప కార్యక్రమము లన్నికూడా తగియున్నవి మా రంగనికి 26 సంవత్సరముల కే, వేదాంతవిద్యా శిరోమణి అనరవాది వెంకటరంగాచార్యులవారి ద్వితీయ పుత్రికతో వివాహమాయెను. అట్టి సందర్భములో అతనిని, అతని భార్యామణి లక్ష్మీనాయకిని గాంచి సంతోషించని వారెవరు? వైష్ణవరీతిగా నా వ్యక్తి జీవితములో నాచరణ చేయుచుండెను. చిలుక, గోరువంకల రీతిగా ఆ భార్యాభర్తలు మహా ప్రేమతో నుండిరి. కొన్ని నెలలు గడచిన తరువాత అతడు కార్యక్రమము మొదలిడెను. సీతారాం బాగ్ హైదరాబాదులో పట్టణమున నున్నది. అచట "శ్రీశఠగోప రామానుజాచార్యుల" వారాచార్యులు. సాతూల్ రామానుజాచార్యులు సమస్త శాస్త్రములు సంపూర్ణముగా జదివి, యువకుల మత పాండిత్య విశారదత్వము కలిగిన పండితప్రదేశమది. అచటనే మన రంగడు సంస్కృతాంధ్ర ద్రావిడ భాషల నభ్యసించెనో లేదో, సంఘప్రచారము మొదలిడి గ్రంథరచన ప్రారంభము చేసెను. అతను రచించిన గ్రంథములలో ధార్మికోద్బోధనము మరియు వితర

పుస్తకములు అముద్రితములై యున్నవి. దానిలోనుండు కవితా లక్షణములను, భావగాంభీర్యమును ఈ క్రిందివ్యాసమే యుదాహరణము.

“ధార్మికోద్బోధనము ధార్మికులకందఱికి తగి, మఱియు సనాతన ధర్మప్రవర్తకులకు సమంజసముగా నున్నది. అతను వ్రాసిన ఈ వ్యాసము గాంచి సంతసం బగును. తన వ్యాదు మధురవాక్యసహిత వ్యాసంబిది.

“ప్రస్తుతకాలమున విశ్వమునం గల అన్ని వర్గములు ఏదో యొకవిధముగ ఈశ్వరారాధన గావించుచున్నారు. అది శ్రీకృష్ణభగవానుడు భగవద్గీతలో నుడివినట్లుంది కాని, నూతన పద్ధతిలో కొంతమంది ఆర్యులు పూర్వ పుణ్యపద్ధతిని పురస్కరించెదమని యనుచున్నారు. తత్కారణమును వారి నడుగ 'మూర్తిపూజ మూర్ఖులపని' యని చెప్పుచున్నారు. కాని సత్యమును గాంచ ఆరాధన అవశ్యంబని యని గోచరించును. ప్రకృతము భగవంతుడు నిరాకారుడే కాని, సాకారుడు కాడనియు, విగ్రహారాధన కూడదనియు, కూడునవియు మహాత్ముల యుపదేశము. రాక్షసబృందముతో రణమొనరించిన ఏకపత్నీవ్రతుడగు రాముడు, మఱియు కుబ్జను రక్షించి, శిశుపాలకంసాదుల సంహరించిన శ్రీకృష్ణుడు భగవంతుడు కాడని మన ఆర్యుల తర్కవాదము. మూర్తిపూజ భారతీయులలో యుగాద్యా వరయుగములనుండి పూర్వులాచరించి నటుల చరిత్రల ద్వార

తెలిసికొనుచున్నారము. అంతియేగాదు శంకర, మధ్వ, రామా-
నుజాచార్యులు మొదలగు మహానుభావుల యుపదేశము పూజ
చేయుమనియే. కాని బుద్ధుని యుపదేశము అట్టిది కాదని శంకిం-
చవచ్చును. కాని బుద్ధుడి లాగా అయినా తపస్సు అలాగా
చేయకూడదు. కాని సంసార సాగరములో మునుగుచు తేలుచు
నున్న మానవుడు తన ఏకదృష్టితో విగ్రహ రూపములో
నున్న భగవంతుని ఆరాధించుటకై ప్రాచీనులు విగ్రహముల
స్థాపించిరి. కాని నేటి మహానుభావులు దేవళములలో కొన్ని
స్త్రీల సౌందర్యము వారి కామముల రూపములను గాంచవలెనని
భావములో వచ్చు మన సమాజికులు విగ్రహారాధన కూడ
దనరు! వారికి స్త్రీ సౌందర్య ఆరాధన కావాలి. ప్రమాణమని
చేయకూడదని చెప్పి పాపము సభలలో ఛాయాపటములను
పెట్టి దండలు వేయుట విగ్రహారాధనకాక పరసారాధనేమో!
ప్రమాణాలు కావాలి అంటారు. చూసుకొమ్మన్నాను. "విగ్రహా
రాధన" యను గ్రంథములో తలలో నున్న ప్రింటుక లన్ని
దొరుకును.

భారత దేశములో నానాటి సమయమున పాశ్చాత్య
దేశమునుండి వచ్చిన కొందరు మూర్తిపూజ కూడదని చె
ప్పినను దేశోద్ధారకులు లేక కొందరి యుపదేశము లం
బట్టి ఇంతవరకు కూడ అట్టి పూజ నిర్విఘ్నముగా జరుగు
చున్నది.

భగవంతుడు లోకరక్షణకై నిరాకారుడయినను సాకారత్వమును బొంది "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" ఇత్యాది న్యాయములచే ప్రపంచమున వచ్చినారు. ఉదా:— నారసింహాది యవతారములు. ఇంతియే కాదు, ( సహస్రశీరుషాపురుషః ) యను సూక్తముచే ఆకారముకలదనియు వేదప్రమాణము. విద్యుద్దీపము వలెచూపిన, సాకారుడు కాదను పురుషులపుణ్యమునకై నచ్చెరువందవలయును కాబట్టి భగవంతుడు సాకారుడని చెప్పుట కర్తవ్యము. భగవంతుడు సర్వవ్యాపకముతో నెటులయున్నాడని యడుగుతే, దానికి నాధునికవిజ్ఞానవేత్తల విద్యుచ్ఛక్తితో సరిపోల్చవచ్చును. ఒక కంబమునను్న స్విచ్చినొత్తితే పూరిలోనున్న దీపములన్ని వెలిగినరీతిగా భగవంతుడు సాకారత్వమునొందును.

ఈశ్వరుడు ఉన్నయెడల మనకేమకు కాన్పించడు అని యడుగుతే సూర్యునిచూడలేని యూకన్నులు అజ్ఞానమునేచీకాంటిలో నిండియున్నటువంటి యూచక్షువులు. నిర్మలుడై సర్వసర్వంసహాచక్రమందు సర్వజనపూజ్యత్వవిశేషములు గలిగినటువంటి, కోటిసూర్యులతో సమానమైన భగవంతుని చూడలేము; కావున, మూర్తిపూజ ముక్తికొరకై. సర్వవ్యాపకత్వము భగవంతుని లోహము ఱాయిని పూజించుటెందులకు? అనియడుగుతే ప్రశ్నకు సమాధానమిది! మానవునిమనస్సు చంచలమైనది; కావున, ఆమనశ్చలనము లేకయుండవలసినచో, యేరీతిగా

అజ్ఞానదశయందున్న పిల్లవానిని బోధించునపుడు శృంగారమైన యేబొమ్మనో యిచ్చి బుజగరించినభంగి, మనుష్యుని మనస్సు నిలుచుటకై శృంగారమైన దేవాలయమందున్న విగ్రహమును చూపించుట మంచిదికాని, తుమ్మముళ్లతో వికాసించుచున్న పెరటియందుగల బోడరాయిని దేవుడనిన బాగుండదు. మరల మానవనిర్మితమగు సుందరవస్తువునుచూడగా, దానిని నిర్మించినవాని సంస్మృతికలుగును, అట్టితరి దానిని నిర్మించినవాని చాకచక్యములను కొనియాడుదుము. కాన, విగ్రహాదిస్థానపరమాత్మ స్మరణరాదుకదా? అదివిశ్వసృష్టి లోకములో సుందరస్త్రీనిచూచి ఆనందించినపుడు ఆవనితను కన్నతండ్రిని. లేక తల్లియొక్క సంతానచాకచక్యమునకు ఆశ్చర్యపడుగదా! కాబట్టి, మూర్తినిచూడ దానికిసంబంధించిన పరమాత్మ తత్వస్వరూపముగనబడును భగవంతుని విగ్రహరూపముగ పూజించుట యుక్తమని మునిఋషులు కూడా ప్రబోధించియున్నారు. కావున, మనమనస్సు నిశ్చలమై సర్వేశ్వరతత్వమును తెలుసుకొని తద్వార జన్మరాహిత్యమై ఆనందపూర్ణసహితమైయున్న మోక్షమును గాంచవలయును.

మహాశయులారా!

పూర్వమునుండియున్న పురాణములను నమ్మము భగవంతునిపూజింతుము. సనాతనీయమునునమ్మి జ్ఞానచక్షువులం బడయుదు అట్టిధర్మమును యీవ్యాసరూపముగా వ్రాసినవాడ

సముకను మెచ్చుకొని, తప్పులు ఒప్పులుగ భావించి నాలేఖనిని విరమించుచున్నాడ."

దీనిఁ జూడ నతనికి సనాతనధర్మములను ఆచరింపవలయునను కోరిక గనుపించుచున్నది. అంతియే కాదు; ఆధునికశైలిలో వ్రాసి భాషాలోకమున కర్పించియున్నాడు. ధర్మములలో సనాతనధర్మము సారవంతమైయున్నదనువిషయమందరికి దెలిసినదే. మానవత్వవిశేషముచే శుద్ధిబొంది, విజ్ఞానముతో నున్నప్పుడు, ప్రకృతకాలమందున్నట్లు కామ్యారాధన చేయనపుడు, విగ్రహారాధన చేయకుండవచ్చునను ధర్మము ప్రేమయుక్తముగానున్నది. ఇటువంటిభావములతో నున్న మూరంగడు మహాత్ముఁడు. అతనుస్థాపించిన సంఘములు రెండు (౧) విద్యార్థిసంఘము. (౨) వైదిక విద్యార్థి సంఘము వైష్ణవ విద్యార్థి సంఘాలోచనాసభ్యుఁడై, అన్ని విధముల సాయము నొసఁగి సౌమ్యుఁడాయెను. అతను వేదికపై నిలుచుండి ఉపన్యసిస్తుంటే ప్రతి వ్యక్తి హృదయము కరిగి అతని ప్రబోధములో, తద్ధర్మాలు అనుష్ఠింపని వ్యక్తి యెవరు! అతనన్ని విధముల ఆనందపురుషుఁడై నివసించుచుండెను. సారసపత్రనేత్రుఁడు నగు నారంగ దేహసౌందర్యవంతుడు.

## నిర్యాణము.

పుష్పలత దినదినప్రవర్ధమానము వృద్ధియై, ఒకానొక

కాలమందునది నిర్యాణమాను (నాడిపోవును) ఉదయాద్రిపై భాస్కరుడు ప్రకాశించుచు వెడలి, సాయంత్రమువరకతను యాస్తమించును. సుధాంశుడు శుక్లపక్షమున వృద్ధియగునుగా. కృష్ణపక్షమందు దినదినము క్షీణించుచు ఒకానొకరోజు మనకు కానుపించదు. అల్లాగే మానవుడు పుట్టిపెరిగి యెన్నటికైనా ఈశ్వరునిలో లీనమగును "జాతస్య మరణం ధ్రువ" అను శాస్త్రప్రమాణం మనకు గానుపించుచుండగా చింతించాలసిన పనేమి? పూర్వులు భోజనము సిద్ధముచేసివుంచ తత్ఫలితము పొందుచుండుట మనతప్పుకాని, వేరొకని తప్పుగాదుగదా!

ఋషులు పుణ్యపురుషులు. వారుతలంచినపని తప్పకుండా నెరవేరును. ప్రపంచ మొకనిముసములో వారి తమస్వాధీనపరుచుకొందురు. ప్రపంచఖ్యాతిచెంది వ్యాస్యవిముఖ . కాపిచిన మహానుభావులుగూడా నున్నారుకదా! వారిలో మార్కండేయుడు, మరియు అశ్వత్థామను యెరుగని వ్యక్తెవరు? సూరంగదు వేసవికాలమందిచ్చటికివచ్చి మల్లీ సీతారాంబాగ్‌లో వెలైను. వెళ్లుసమయమందు నాతోనిమాటలాడిపోవందున తన మృదుమధుర వాఙ్మయ వాక్యరచనతో, నాకు కొన్ని లేఖలు లిఖించెను. అవియేతుదిమాటలతనివి నావిషయములో. ఈలోపలనతని ప్రఖ్యాతి వృద్ధియగుటచే, నతనిని పాఠశాలాధికారులు "ఉపన్యాసకా" అని పిలుచుచుండిరి. విశ్వమానవకల్యాణ సంఘముస్థాపించి దానిని ఖండించినవ్యక్తిని మల్లీ యితను పుర

స్ఫురించిన పుణ్యుడు. శ్రావణమాసమందు సూర్యుడు ప్రకాశిస్తే అతనిని మబ్బులుగప్పి వేయును. అరీతిగానే మన శ్రీరంగని భానుడనే ఖ్యాతిని. జ్వరమనే మేఘములు గప్పివేయ సిద్ధముగా నుండెను. ఏముంది జ్వరబాధతో నతడు మంచ మెక్కెను. సహోదరులైన విద్యార్థులు, యింటికిపోదమని బలవంతపెడితే నాపాఠములుపోవును. తిరిగి యిచ్చటికొచ్చుట కష్టమని భావించెను. సత్యమైన విద్యార్థిలక్షణము నిరూపించెను. తుదకతని ఆత్మమిత్రుండైన "వ్యాకరణశిరోమణి నల్లంతిఘల్ చక్రవర్తుల తంయ్యాల నృసింహాచార్యుల" గారి సాయమున యిల్లుచేరెను భగవంతుడు పుణ్యపురుషులు జీవించియుండగనే కీర్తి తావాలని ఇష్టపడడేమో! తీసుకొనివచ్చిన మాతంగడు, ప్రపంచరంగము నందలి శ్రీరంగరంగనాధుపాదారవిందసేవకై, శుభానుశ్రావణ శు॥ పంచమి లక్ష్మివారము సాయంత్రి మాయిగంటలకు సూర్యాస్తమయముతో తనజీవిత మస్తమింపజేసుకొని, కీర్తిశేషుండయ్యెను. మాతంగరికొక వైరాగ్యలోత్రివ చూపించిన సత్తమశాలి. అతనియవతారము చాలించి, గ్రంథాంతరిక్షమున చంద్రుడై ప్రకాశించుచున్నవాడు మా రంగడు రంగా, రంగా, శ్రీరంగా! నీకుతప్పక మనశ్శాంతి గలుగును రంగా శెలవు. ఓం శాంతిః శాంతిః శాంతిః

*



# బ్రాహ్మి (సరస్వతి) తైలము.

ఈ తైలము అనేక ఓషధీసుగంధ ద్రవ్య సమ్మిళితమైనది. దీని ఉపయోగముచే తల వేడి, నొప్పి, నేత్ర ఉష్ణత తగించును. తల వెంట్రుకలు నల్లగా అతి దీర్ఘముగా పెరుగును. ముఖ్యముగా స్త్రీవారు వాడతగినది.

వెల. 1-4-0 వలయువారు:

వి. నరసింహాచార్యులు.

ఆయుర్వేద వైద్యులు, వరంగల్ అనిశ్రాయుడు.